# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## రవాణా శాఖ

## పత్రికా ప్రకటన

రవాణా శాఖ పౌర సేవలన్ని కూడా పూర్తిగా కంప్యుటరీకరణ ద్వార ఆన్ లైన్ మరియు స్లాట్ విధానం ద్వారా పౌరుల సౌకర్యం కొరకు అందించుట జరుగుచున్నది. అన్ని కార్యాలయాలలో నగదు మరియు కాగిత రహిత సేవలు జరుగుచున్నవి. ఈ – సేవ మరియు మీ- సేవ కార్యాలయాల ద్వారా కూడా సేవలు అందించుట జరుగుచున్నది.

ప్రస్తుతం స్లాట్స్ అన్ని సంబంధిత RTO/Unit Office కార్యాలయాల పరిధిని బట్టి నమోదు చేయుట జరుగుచున్నది.

కొత్తగా ఏర్పాటు చేయబడిన జిల్లాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి 11-10-2016 తేదీకి ముందు నమోదు చేసుకున్న భవిష్యత్ స్లాట్స్ అన్నింటిని నూతన జిల్లాల కార్యాలయాల పరిధిలోకి మార్చడానికి నిర్ణయించటమైనది.

ఇందు కొరకు పౌరుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు పైన పేర్కొనబడిన విధంగా నూతన కార్యాలయల పరిధిలోకి స్లాట్ల మార్పు సమాచారాన్ని తెలియజేయబడుతుంది. ఇట్టి సమాచారాన్ని రవాణా శాఖ వెబ్ సైట్ www.transport.telangana.gov.in లో ఉంచనైనది.

ఒక వేళ ఎవరైనా స్లాట్ నమోదు చేసుకున్న రోజున సంబంధిత కార్యాలయానికి హాజరు కాక పోయినా అట్టి స్లాట్స్ లను రద్దు చేయుట జరుగదు.

అటువంటి ధరఖాస్తులను నూతన కార్యాలయాలలో ఏ రోజునైనా పౌరుల సౌకార్యార్థం అనుమతించబడును.

పౌరులందరూ కూడా తాము స్లాట్స్ నమోదు చేసుకున్న సంబంధిత నూతన కార్యాలయాలకు వెళ్లవలసినదిగా మనవి.

సం/-

తేది: 05.10.2016

రవాణా కమీషనర్

తెలంగాణ